TRC
TELANGANA
RESOURCE CENTRE
"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

**22.02.2014**

**హైద్రాబాద్**

# టిఆర్‌సి చర్చ ప్రెస్ నోట్

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో **01.03.2014,** శనివారం సాయంత్రం హిమాయత్‌నగర్ లోని చంద్రం భవన్‌లో ఈ వారం **"హైద్రాబాద్ 10 సం॥లు ఉమ్మడి రాజధాని-శాంతి భద్రతలపై గవర్నర్ అధికారాలు"** అనే అంశంపై 111వ చర్చా కార్యక్రమం జరిగింది.

ఈ చర్చా కార్యక్రమంలో శ్రీ చుక్కా రామయ్య, విద్యావేత్త, శ్రీ కె.ఆర్.నందన్, రిటైర్డ్ డిజిపి, శ్రీ మల్లేపల్లి లక్ష్మయ్య, ఛైర్మన్, టివివి, శ్రీ టి. శ్రీరంగా రావు, కో-కన్వీనర్, తెలంగాణ అడ్వకేట్ జాక్, శ్రీ సయ్యద్ ఇనామ్ ఉర్ రహ్మాన్, సోషల్ ఏక్టివిస్ట్, శ్రీ చిక్కుడు ప్రభాకర్, టిపిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, శ్రీ అభయ్ ఎక్బోటే, డైరెక్టర్, ఎమ్ఎమ్ఆర్‌సి..... వక్తలుగా పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తూనే హైద్రాబాద్ 10 సం॥లు ఉమ్మడి రాజధానిగా ఏర్పాటు చేస్తూ, ఉమ్మడి రాజధానిలో శాంతి భద్రతలపై గవర్నర్‌కు అధికారాలు ఇవ్వడం పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటిస్తూ ముంపు ప్రాంతాల ఆదివాసులను నిర్వాసితుల్ని చెయ్యడంలాంటి ఆంక్షలు ఏర్పాటు చెయ్యడం తెలంగాణ ప్రజలను అవమానించడం, భారత ప్రజాస్వామ్య స్ఫూర్తికి వ్యతిరేకమైనది. హైద్రాబాద్ అనేక భాషల సంస్కృతుల సమ్మేళనం. ఇక్కడ అనేక రకాల ప్రజలు జీవిస్తున్నారు. ఎవరికీ లేని రక్షణలు సీమాంధ్రులకు అవసరం ఏమిటో ఎవరు చెప్పకుండా తెలంగాణ ప్రజలను దాడి చేసే స్వభావ కలవారిగా చూడడం సరియైనది కాదు.

యూటీని డిమాండ్ చేస్తూ యుటి లాంటి లక్షనాలు ఉండే ఒక బిల్లును తయారు చేసుకున్నారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమం జరిగిందే నీళ్ళు, నిధులు, నియామకాల గురించి. ఈ బిల్లు ద్వారా ఈ మూడింటిలో ఏ ఒక్కటీ తెలంగాణ ప్రజలకు దక్కకుండా చేశారుఈ వీటితోపాటు తప్పుడు వాదనలు, ఏకంగా రాజ్యాంగాన్నే ప్రశ్నించి, జాతీయ సమగ్రతకు ముప్పు అనే అంతు పొంతు లేని వాదనలు లేవదీసి, తెలంగాణకు పూర్తిగా అన్యాయం చేస్తూ తెలంగాణ ఇస్తున్నాం అని సీమాంధ్రకు న్యాయం చెయ్యాలని అనేక ప్రాజెక్టులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా లాంటి అనేక సవరణలు....కానీ తెలంగాణ ప్రజలు అడిగిన 11 ఆంక్షలను మాత్రం తొలగించలేదు. దీన్నిబట్టి ఇది పూర్తిగా సీమాంధ్రులు తయారు చేసిన బిల్లుగా కనిపిస్తుంది. కాబట్టి ఇది పూర్తిగా ప్రజాస్వామ్య వ్యతిరేకంగా, తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరిగేట్టుగా ఉన్నది. 10 సం॥లు ఉమ్మడి రాజధాని-శాంతి భద్రతలపై గవర్నర్ అధికారాలు ఇవ్వడంవల్ల ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ పరిస్థితే ఉంటుంది. బిల్లులోని అంశాలను రేపటి తెలంగాణ ప్రభుత్వం వత్తిడి చేసి పార్లమెంట్‌లో మార్పించుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి సంపూర్ణ తెలంగాణ సాధనకు తెలంగాణ ప్రజలు, నాయకులు, ప్రజా సంఘాలు ఐక్యంగా పోరాటం చేయాలి. అప్పుడుమాత్రమే సంపూర్ణ తెలంగాణ సాధ్యం. సీమాంధ్రులకు ఆత్మగౌరవంతో కూడిన జ్ఞానోదయం ఉంటే అతి త్వరలో వెళ్ళిపోవాలి. లేకపోతే రాజ్యాంగపరమైన హక్కులతో తెలంగాణ ప్రభుత్వం ప్రశ్నించవచ్చు. సీమాంధ్ర ప్రజల సహనం నశిస్తే తప్పని సరి నాయకులు హైద్రాబాద్ వదిలి వెళ్ళాల్సివస్తుంది. అది ఆ రాష్ట్ర ప్రజల హక్కులకు సంబంధించినది అని వక్తలు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాలిక్, విద్యాధర్ రావు, సనాఉల్లా, చల్లా కృష్ణారెడ్డి, చారువాక, నలమాస కృష్ణ, ఎమ్. వేదకుమార్, డి.పి.రెడ్డి, కొమ్మిడి నర్సింహారెడ్డి, చందారాములు, ప్రొ॥శ్రీధరస్వామి, శ్యాంప్రశాద్‌రెడ్డి.....మొ॥ వారు పాల్గొన్నారు.

**బోనకుర్తి సోమేశ్వర్**
**కో-ఆర్డినేటర్, టిఆర్‌సి**